నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com

డీసీఎంఎస్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి సింగిల్ విండో చైర్మెన్ బోల వెంకట్ రెడ్డి డీసీఎంఎస్ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. సందర్భంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో చెంచు మహిళను నిర్బంధించి 10 రోజులపాటు లైంగికదాడికి పాల్పడ్డ ఇద్దరు బండి వెంకటేష్ యాదవ్,శివను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళను చిత్రహింసలు పెట్టి పైశాచిక ఆనందం పొందిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితుల పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ...
జిల్లా అభివృద్ధి కోసం పాటుపడాలి

- పంద్రాగస్టు లోపే రుణమాఫీ
- రైతు భరోసా పై త్వరలోనే నిర్ణయం
- మిషన్ భగీరథ సమస్యలను తొలగించేందుకు అధికారులు గ్రామాల్లో పర్యటించాలి
- జెడ్పీ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- మిషన్ భగీరథ, వ్యవసాయం, విద్య, విద్యుత్ పై సాగిన చర్చ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాజకీయాలకతీతంగా నల్గొండ జిల్లా అభివృద్ధే ధ్యేయంగా అందరూ కలిసి పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మిషన్ భగీరథ, వ్యవసాయం, విద్యుత్, విద్య తదితర అంశాలపై చర్చించారు. జూలై 4తో ప్రస్తుత జిల్లా పరిషత్తు కాలపరిమితి ముగియనునందున శనివారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా సమావేశానికి చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఐదేండ్లుగా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జిల్లా పరిషత్తు కార్యక్రమాలను, సమావేశాలను సజావుగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మిషన్ భగీరథ పై జరిగిన చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగు నీరు వచ్చేలా చూడాలని, ఇందుకు మిషన్ ఇంజనీరింగ్ అధికారులు గ్రామాల్లో తిరిగి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. అవసరమైతే శాసనసభ్యుల నిధుల ద్వారా చిన్నచిన్న సమస్యలను అధిగమించాలని సూచించారు.



వ్యవసాయంపై జరిగిన చర్చలో ..ఆగస్టు 15లోగా రాష్ట్రంలో సుమారు 31 వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించినట్లు మంత్రి వెల్లడించారు. అదేవిధంగా రైతు భరోసాపై సైతం త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, 2 లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసిందని గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని తెలిపారు. విద్యుత్ పై జరిగిన చర్చ సందర్భంగా సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర వాటికోసం ఇదివరకే జిల్లాకు రూ.11 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇటీవల మరో రూ.7 కోట్లు రానున్నాయని, ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు, ఓవర్‌లోడ్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే అడిషనల్ బడ్జెట్ ను ప్రతిపాదించాలని విద్యుత్తు ఎస్ఈని ఆదేశించగా, అదేవిధంగా విద్యుత్ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట సబ్ స్టేషన్ లను ఏర్పాటు చేసే విధంగా విద్యుత్ అధికారులు దృష్టి సారించాలని సూచించారు.ఇరిగేషన్ అంశంపై మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయడమే తమ ధ్యేయమని, జిల్లాలో ఉన్న పంచాయతీ రోడ్లన్నింటిని ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చడం జరిగిందని, అదేవిధంగా సబ్ స్టేషన్లు, ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వెల్లడించారు. శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లింపులపై అధికారులు స్పష్టత నివ్వాలని అన్నారు. జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సాగునీటి ప్రాజెక్టుల మంత్రిగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు ఉన్నందున జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గొట్టిముక్కల, సింగరాజుపాలెం పెండ్లిపాకుల రిజర్వాయర్లు పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి రిజర్వాయర్లు, కెనాల్లను పూర్తిచేయడానికి చొరవ చూపాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ జిల్లాలో సరిపోయినన్ని ఎరువులు, విత్తనాలు ఉన్నాయని, అయితే ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సరైన విధంగా ముందే ప్రతిపాదనలు రూపొందించుకొని సమస్యలు లేకుండా చూసుకుంటే సరిపోతుందని తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నదని, అంతేకాక రైతు రుణమాఫీ, రైతు భరోసా తో సహా ఇతర హామీలన్నీటిని నెరవేర్చినందుకు ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ తన నియోజకవర్గం పరిధిలోకి వచ్చే శాలిగౌరారం తదితర మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరును మెరుగు పరుచుకోవాలని, పంచాయతీరాజ్ రోడ్లు కొన్ని చోట్ల కంకర తేలి ఉన్నాయని వాటిని బాగు చేయాలని, జాతీయ రహదారి నుండి ఇరుకులపాడు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని, శాలిగౌరారం చెరువు కట్టను పటిష్టం చేసే పనులు చేపట్టాలని కోరారు.

దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు ప్రతి నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయలు ఇప్పించే విధంగా మంత్రి చొరవ చూపాలని, అలాగే విద్యుత్ లైన్ల మార్పుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

శాసనమండలి సభ్యులు నర్సిరెడ్డి మాట్లాడుతూ లో ఓల్టేజీ సమస్యలు, విద్యుత్ సమస్యలు అన్నింటిని సరైన విధంగా అంచనా వేసి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలకు సంబంధించి మన ఊరు- మనబడి లో చేపట్టి మధ్యలో ఆగిపోయిన పనులను పూర్తిచేయాలని, ప్రతి పాఠశాలకు పారిశుధ్యం, శుభ్రపరిచేందుకు సిబ్బందిని నియమించాలని, విద్యుత్ బిల్లులు, శానిటేషన్ కు స్కూల్ గ్రాంట్ మంజూరు చేయాలని, కేజీబీవీ సమర్థవంతంగా పనిచేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీలు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశానికి హాజరైన జెడ్పీటీసీలు ఎంపీపీ లను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

కలెక్టర్.. ఎస్పీలను అభినందించిన మంత్రి...

గత కలెక్టర్ దాసరి హరిచందన, ఎస్పీ చందనా దీప్తిని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొనియాడారు. ఇద్దరు మహిళా అధికారులే అయినప్పటికీ ఎంపీ, ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో ఎక్కడ ఎలాంటి అవాంతరాలకు తావివ్వకుండా వారి విధులను విజయవంతంగా నిర్వర్తించారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో భువనగిర పార్లమెంట్ సభ్యులు ఛామల కిరణ్‌కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పీసీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



డీసీఎంఎస్ చైర్మెన్‌గా బోల్ల వెంకట్‌రెడ్డి

- ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్‌గా కేతెపల్లి పీఏసీఎస్ చైర్మెన్ బోల్ల వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శనివారం డీసీఎంఎస్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. డీసీఎంఎస్ చైర్మెన్ ఎంపికైన బోల్ల వెంకట్ రెడ్డికి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మెన్ చాంబర్ వరకు తీసుకెళ్లి చైర్మెన్ సీట్ లో కూర్చోబెట్టి ఎంపిక పత్రాన్ని అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.గత కొంత కాలంగా వైస్ చైర్మెన్ ఉన్న దుర్గంపూడి నారాయణరెడ్డి ఇన్‌చార్జిచైర్మెన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు నూతనంగా ఎంపికైన చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డికి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం నల్గొండ డీసీఎంఎస్ పాలకవర్గంలో చైర్మెన్‌గా బోల్ల వెంకట్ రెడ్డి, వైస్ చైర్మెన్‌గా దుర్గంపూడి నారాయణరెడ్డి, డైరెక్టర్లుగా గుడిపాటి సైదులు, ధనావత్ జయరాం, దొంగర వెంకటేశ్వర్లు, నెల్లూరు ఉషారాణి, ఎస్. అనురాధ, కొండ సరిత, కర్నాటి లింగయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళి, సిబ్బంది పాల్గొన్నారు.



ఖరీఫ్ నుంచే రుణమాఫీ వర్తింపజేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైతులకు 2018 జూన్ ఖరీఫ్ సీజన్ నుండి 2024 వరకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సయ్యద్ హాశంకోరారు. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్ఓ రాజ్యలక్ష్మి కి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక కాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడం హర్షణీయమన్నారు. 2018 డిసెంబర్ నుం డి 2023 డిసెంబర్ వరకు కాల పరిమితి విధించడం వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ వర్తించలేకపోవడంతో ఇబ్బందులు పడ వలసి వస్తుందని అన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి 2018 జూన్ నుండి నేటి వరకు రైతుల బ్యాంకు రుణాలు మాఫీ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా రుణమాఫీ పేరుతో వడ్డీ భారం రైతు లపై పడే విధంగా చేసినట్టు కాకుం డా ప్రభుత్వం ప్రకటించిన ఏకకాల రుణమాఫీ తక్షణమే అమలు జరిపి ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారం భం అయినందున వ్యవసాయ పెట్టుబడులకు తక్షణమే బ్యాంకు రుణాలు రుణాలు ఇవ్వాలని ఎరువులు విత్తనాలు పురుగుల మందులు అందుబాటులో ఉండే విధంగా, నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా తగు చర్యలు తీసు కోవాలని కోరారు.ఈ కార్య క్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు మారగోని నగేష్ తదిత రులు పాల్గొన్నారు.

రాచమళ్ల రామచంద్రంను పరామర్శించిన జూలకంటి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, వట్టిమర్తి గ్రామ మాజీ సర్పంచ్ రాచమళ్ల రాంచంద్రంను శనివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు శీలా రాజయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బూరుగు యాదయ్య, బూరుగు గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు లోబడే
ప్రయివేటు విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ గుర్తింపుతో ప్రభుత్వ నిబంధన లోబడే పట్టణంలోని ప్రయివేటు విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రికగ్నైజ్ డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీ రామ కవచం నాగరాజు, శ్రీనివాస్‌చారి, అహ్మద్, ఓరుగంటి శ్యాంసుందర్, నర్సిరెడ్డి, మహమ్మద్ ఖాన్, సాయి శ్రీనివాస్, వరప్రసాద్, జయరాజ్‌లు పేర్కొన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు శనివారం పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై మిర్యాల గూడ ఆర్డీఓ జి.శ్రీనివాసరావుకు, డీఎస్పి శేఖర్ రాజు మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్‌లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పాఠశాలలో సుమారు 20వేల మంది విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ ఐదువేల మంది ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బందికి జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు. యాజమాన్యాలకు ఉద్యోగాలు లేక తాముబతుకుతూ మరో కొంతమందిని జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన కొన్ని విద్యార్థి సంఘాలు తమ విద్యాసంస్థలకు నేరుగా వచ్చి మా అనుమతి లేకుండా మా యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను అనుకూలంగా ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 1/1994 ప్రకారం 10 సంవత్సరాల వరకు రెన్యువల్ గుర్తింపు పొంది ఉన్నామని అనుమతి సమయంలో మా పాఠశాలకు సంబంధించిన అన్ని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ప్రభుత్వానికి సమర్పించామని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన పాఠశాలలుగా ఆర్టిఐ చట్టం ప్రకారం మా పాఠశాలల సమాచారాన్ని ఎవరికి ఇవ్వరాదని కోర్టు నుండి ఆర్డర్ ఉన్నదని, ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి ఆర్థిక సహాయం పొందడం లేనందున మాకు సమాచార హక్కు చట్టం వర్తించదని వారు పేర్కొన్నారు. సంఘాల వారు పాఠశాలల వద్దకు రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రియాజ్, వివిధ విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

24న ప్రజావాణి

నవతెలంగాణ-నకిరేకల్

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఎవరికైనా ఏమైనా అర్జీలు ఉంటే ప్రజావాణిలో సమర్పించాలని కోరారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుండబోయిన కుమార్ చిత్రపటానికి శనివారం మార్కెట్ మజీ చైర్మెన్ కాటం వెంకటేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. . అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం సైదులు, యాదయ్య, నరసింహ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఫ్లైఓవర్ నిర్మాణానికి భూమి పూజ

- హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు ఏండ్ల తరబడి నుంచి ఎదురుచూస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆదివారం ఉదయం 11 గంటలకు శంకుస్థాపన చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. చాలా రోజుల నుండి చిట్యాల పట్టణ ప్రజలు ఫ్లైఓవర్ సమస్యను ఎదుర్కొంటున్నారని ఆ సమస్యకు ఇన్ని రోజులకు మోక్షం లభించిందన్నారు. గతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు జాతీయ రహదారుల మంత్రిని, నేషనల్ హైవే అథారిటీ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చి సమస్య తీవ్రతను వారి దృష్టికి తీసుకువెళ్లి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ సాంక్షన్ చేయాలని విజ్ఞప్తి చేశారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు .చిట్యాల, భువనగిరి రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణానికి 100 కోట్లు నిధులు మంత్రి కోమటిరెడ్డి మంజూరు చేశారని తెలిపారు. జెడ్పీ సమావేశంలో ధర్మారెడ్డి ,పిల్లాయిపల్లి కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం నర్రా మోహన్ రెడ్డి కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య ,కోనేటి కృష్ణ, రెమడాల లింగస్వామి, పార్టీ నాయకులు ఎద్దులపురి కృష్ణ, జిట్టా చంద్రకాంత్, మేడిశెట్టి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు .రైతులకు రెండు లక్షల రుణమాఫీ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీని రైతులందరికీ 39 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయ మన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఆవుల బక్క రెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్, జెట్టి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్, పానుగోతు మల్సూర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

11 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని రాజా నాయక్ తండాలో మాలోత్ రంగమ్మ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 11 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్టు తిరుమలగిరి ఎస్ఐ కే. సత్యనారాయణ తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచిన యాదాద్రిభువనగిరి జిల్లా జనగాం గ్రామానికి చెందిన ధరావత్ బిచ్చును అదుపులోకి తీసుకొని విచారించారు. చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, ఇతర ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణపరిధిలోని గోవిందపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం పట్టణానికి చెందిన పశ్య ప్రవీణ్‌రెడ్డి వారి తల్లిదండ్రులు పస్యా రామిరెడ్డి, ధనలక్ష్మిల జ్ఞాపకార్థం రూ.10వేల విలువగల పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేశారు. 8వవార్డు కౌన్సిలర్ చిలక బత్తిని సౌజన్య,రెండో వార్డ్ కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి దాతలు ముందుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ పల్ల నాగలక్ష్మి ప్రధానోపాధ్యాయుడు భాష, ఉపాధ్యాయుడు గొట్టె శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ ప్రభుత్వం మాడోసారి అధికారం చేపట్టిన తర్వాత దేశంలోని బొగ్గు బావులను ప్రయివేట్ పరం చేసేందుకు గాను నిర్వహించే వేలం ప్రక్రియను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నా లో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజల భాగస్వామ్యం తో ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధి జరిగిందన్నారు. ఫలితంగా సింగరేణి విద్యుత్తు ఉత్పదన లో కూడా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక స్వావలంబనలో సింగరేణి ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. 2014లో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రయివేట్ చేయటం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు రావటం లేదన్నారు. రిజర్వేషన్ విధానం అమలు కాక పోవటం వలన బడుగు, బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి బొగ్గు గనులను కాపాడేందుకు జరిగే పోరాటలలో అభ్యుదయ వాదులు, మేధావులు, కార్మికులు, కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం. రాంబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, వల్లపు దాసు సాయి కుమార్, ప్రజా సంఘాల నాయకులు కోట గోపి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- సాధారణ కాన్పులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట

ఆరోగ్య సమస్యలపై వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందాలని కోరారు. ఆసుపత్రిలో రోగులకు మంచి నాణ్యమైన వైద్యం అందాలని పేర్కొన్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తదుపరి హాజరు శాతం పతిశీలించి దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రిలో వచ్చిన రోగులను కలెక్టర్ వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐసీయూలో బెడ్స్, డ్రగ్స్ అలాగే నిరంతరం శానిటేషన్ చేపట్టాలన్నారు. అలాగే ప్రసూతి కోసం వచ్చే గర్భిణీలకు ఎక్కువగా సాధారణ కాన్పులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసుపత్రులలో ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని జనరల్ క్యాజువాలిటి, ఆర్థో వార్డు లను తనిఖీ చేసి రోగులతో అందుతున్న వైద్యం సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన వాటిని ఒక నివేదిక రూపంలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డా నర్సోత్తం, డా నర్సింహ,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

- మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, మండల సమాఖ్య ప్రెసిడెంట్, సెక్రటరీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ మహిళలను ప్రత్యేక లక్ష్యంతో వచ్చే ఐదేళ్లలో బలోపేతం చేయడమే లక్ష్యంగా మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ అన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు, పాఠశాలలు తెరిచే సమయానికి ఏకరూప దుస్తులు అందించి జిల్లాకు మంచి పేరు తెచ్చారని కలెక్టర్ పేర్కొన్నారు .సెర్ప్ లో ఉన్న సామర్థ్యం ఎవరికీ లేదని ,వారి సామర్థ్యాన్ని వారి లక్ష్యంపై పెట్టాలని కలెక్టర్ సూచించారు. మహిళ శక్తి క్రింద మైక్రో ఎంటర్ప్రైజెస్, కుట్టు కేంద్రాలు, పాడి పశువులు, బ్యాక్ యాడ్ పౌల్ట్రీ, సంచార మత్స్య విక్రయ అవుట్లెట్లు, మిల్క్ ప్యాలెస్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళా క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు ,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, కస్టం హైరింగ్ కేంద్రాలు వంటి 14 రకాల కార్యకర్తలు చేపట్టుటకు మండలాల వారిగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఇట్టి కార్యచరణ ప్రకారం వివిధ మండలాల్లోని 579 గ్రామ సమాఖ్యలోని 17,647 మంది స్వయం సహాయక సంఘాల ద్వారా 86 కోట్ల పెట్టుబడులతో 8623 యూనిట్లు నెలకొల్పడమె లక్ష్యంగా ఇప్పటి నుండె శ్రమించాలని , ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలోని విషయాలను, మండలాల వారిగా క్లస్టర్ వారిగా సమావేశాలు నిర్వహించి, యూనిట్స్ గురించి తెలపాలని లబ్దిదారుల ఎంపిక చాలా ముఖ్యమైనదని జాగ్రత్తగా ఎంపిక చేయాలని, ట్రైనింగ్ ఇప్పించి సకాలంలో గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. యూనిట్ గ్రౌండింగ్ సత్వర చర్యలు తీసుకొని బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ యూనిట్లు గ్రౌండ్ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి టి రూపేందర్ సింగ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు పి సరస్వతి ,సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణాతరగతులకు సహకరించిన వారికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 19, 20వ తేదీల్లో మండలకేంద్రంలోని శ్రీసత్య గార్డెన్స్‌లో జరిగిన సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణాతరగతులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలే కర్లతో మాట్లాడారు.ఈ రాజకీయ శిక్షణా తరగతులకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఎంపిక చేసిన ప్రతినిధులు 345 మంది ప్రతినిదులు హాజరయ్యారని, ఈ సందర్భంగా 'భారత సమాజ పరిణామం', 'మతం మతోన్మాదం' 'పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం' అనే అంశాలపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, బండారు రవికుమార్, పీ.సోమయ్య, ఎస్ వీరయ్యలు బోధించారన్నారు.ఈ శిక్షణా తరగతులు రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.తరగతులకు హాజరైన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, ఈ శిక్షణ తరగతులకు అన్ని రకాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ, రెండు రోజుల పాటు క్లాసుల నిర్వహణకు సహకరించిన సత్య ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, గుంజ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



25,26తేదీల్లో కలెక్టరేట్ వద్ద ధర్నా

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామ పంచాయతి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25,26వ తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు జీపీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.యాకూబ్ పిలుపునిచ్చారు.శనివారం మండలపరిధిలోని పొనుగోడు గ్రామంలో గల గ్రామం పంచాయతీ కార్యాలయం ముందు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లడుతూ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు వివిధ జిల్లాలలో 5 నుండి 6 నెలలు కొన్ని జిల్లాలో 8 నుండి 10 నెలల వరకు ఉన్న పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చంద్రయ్య, బాలకృష్ణ, సైదులు, హరీష్, నాగరాజు,వీరబాబు, సతీష్,వరప్రసాద్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ రక్త హీనతను గుర్తించేందుకు ప్రత్యేక క్యాంపులు

- జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో దాదాపు 21 గిరిజన వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా గుర్తించుటకు ప్రత్యేక రక్త పరీక్షల క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలిపారు. శనివారము స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరూ సమన్వయంతో జిల్లాలోని అన్ని గిరిజన వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా సూపరింటెండెంట్ మాట్లాడుతూ తమ సిబ్బంది అందరూ ఈ ప్రత్యేక క్యాంపులలో మైక్రోస్కోపిక్ ద్వారా రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి చికిత్స అందజేస్తామన్నారు. జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తమ పరిధిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఏరియా ఆసుపత్రులలో వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో ఈ రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూర్యాపేటలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ పి వెంకటరమణ, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ ఎండీ నిరంజన్, డాక్టర్ జి చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జయశ్యామ్ సుందర్, డాక్టర్ నాజియా తబస్సుం, విస్తరణ మీడియా అధికారి అంజయ్య గౌడ్, కిరణ్ కుమార్, వీరయ్య, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు రాజకీయాల కతీతంగా అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్లాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు.మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాజీ మాట్లాడుతూ ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తాను భారీ నీటిపారుదల శాఖ,సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నాయకులు గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంరెడ్డి, మోర్తాల కృష్ణారెడ్డి, పోతుల జ్ఞానయ్య, దేవిశెట్టిరామ్మూర్తి, నాగిరెడ్డి,రేపాకుల కోటయ్య అంతయ్య, ఎరగానిభిక్షం, ఉస్తేలసైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని దూపహాడ్ గ్రామంలోని విత్తన దుకాణాలు, మాచారం గ్రామం పంటల సాగును జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్‌రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా విత్తనడీలర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ విత్తనాలు అమ్మె సమయంలో రైతులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మకాలు జరపాలని తెలిపారు.విత్తన విక్రయాలలో ఏమైనా తప్పిదాలు జరిగితే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి బి.కృష్ణసందీప్, ఏఈఓ గోపి, విత్తన డీలర్ బిట్టు హరీష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నీట్‌ను రద్దు చేసి మళ్లీ పరీక్ష పెట్టాలి



నవతెలంగాణ-చిలుకూరు

నీట్‌ని రద్దు చేసిరీ ఎగ్జామ్ నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ అన్నారు. శనివారం మండలంలోని కవిత కాలేజీ వద్ద కోదాడ-హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై విద్యార్థులతో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు.ఈ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్షాపత్రం లీకేజీ అయినందున సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించి అవకతవకలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, ఈ దేశంలో ఎన్‌టీఏ గతంలో నిర్వహించిన పేపర్ లీకేజీ వల్ల పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమేన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాలలో లీకేజీలు జరుగుతున్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పెదవి విప్పడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నూతన కార్యాచరణ రూపొందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వినోద్, జంగంపల్లి సాయికుమార్, కవిత కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సొంత గూటిలో చేరిక

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన మాజీ శాఖ కార్యదర్శి నవిల రవి ఇటీవల కాంగ్రెస్ లో చేరారు. శనివారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరే అప్పయ్య సమక్షం లో మాతృ సంస్థలో చేరారు. ఈ సందర్భంగా అవిరే అప్పయ్య మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని భవిష్యత్తు కూడా కమ్యూనిస్టు లదేనని అన్నారు. గతంలో సిపిఎం పార్టీలో పనిచేసి ఇతర పార్టీలలోకి వెళ్లిన మాజీ కామ్రేడ్స్ మాతృ సంస్థలోకి రావాలని పిలుపునిచ్చారు. నవిల రవి మాట్లాడుతూ తాను మాతృ సంస్థలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు తొండల నారాయణ , నూకల గిరి ప్రసాద్ రెడ్డి పార్టీ మండల కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్ ,వరికుప్పల మహేష్ ,జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి

నవతెలంగాణ-రాజాపేట

నర్సాపూర్ గ్రామానికి విద్యార్థుల సౌకర్యం కోసం బస్సు సౌకర్యం కల్పించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు శనివారం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయాలని, గతంలోని నైట హాల్ట్ సికింద్రాబాద్ బస్సును కూడా పునరుద్ధరించాలని ఆయన కోరారు.

పాలెంలో ఘనంగా బొడ్రాయి పండుగ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామంలో శనివారం బొడ్రాయి పండుగ మహోత్సవం ఘనంగా జరిగింది గ్రామంలోని మహిళలు బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ వేర్వేగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, మాజీ సర్పంచులు ఏ కుల కవిత విజయ్ కుమార్, అవుట రవీంద్రమ్మ నరసయ్య, అడ్వకేట్స్ నోముల గోవిందరాజులు, నోముల మనోహర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నోముల యోగి బాబు, డి.ఎస్.పి నోముల మురళి, సీఐ దశరథ తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు, సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల స్థలదాత, గదుల నిర్మాణ దాత అయిన సంగి శెట్టి శంబయ్య పేరున విద్యా ర్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఇతర వస్తు సామగ్రిని అందజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మనోజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘీశెట్టి కుమారుడు అయిన రవికుమార్, కూతురు గడ్డమీది పద్మ, మనుమలు మనవరాలు సంగిశెట్టి విశ్వనాథ్, సంగిశెట్టి స్వప్న పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇతర సామాగ్రిని అందజేసినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి సమ్మయ్య గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బింగి భాస్కర్, మొక్క ఆంజనేయులు, కీసరి రమేష్, శ్రీ శ్రీనివాస చారి, నవీన్ కుమార్ గారు శ్రీ నరేందర్ రెడ్డి, అరుణ కుమారి, నవమి నీరద, నాగలక్ష్మి బాల భవాని, శోభ, భవాని తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఇన్స్ పైర్ అవార్డుకు ఎంపికైన బుగ్గ భార్గవి

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని బుగ్గ భార్గవి జాతీయ ఇన్స్ పైర్ అవార్డుకు ఎంపికయింది. శనివారం ఈ సందర్భంగా ఎంఈఓ జంగిటి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఎం. శశి కుమార్, అప్పటి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బుస్సా రమేష్ గుప్తా, వారిపల్లి గ్రామస్తులు అన్ని పార్టీల బాధ్యులు భార్గవిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో పా రుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

24న అంగన్వాడీల ధర్నా జయప్రదం చేయండి


నవతెలంగాణ-చండూరు

అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దోటి వెంకన్న,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులకు పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడిల సమస్యల పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందుల గురిచేసిందని ఆ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజుల సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అంగన్వాడీలకు తక్షణమే 18 వేల వేతనం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీత బికేదారి, జె జగదీశ్వరి, జి మంగమ్మ, పద్మ జ్యోతి , సత్తమ్మ, తారక, రమణ ,నాగలక్ష్మి పాల్గొన్నారు.

తొట్ల మల్సూర్ జీవితం ఆదర్శం

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ సాయుధ పోరాట యోదులు, ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం పునర్ నిర్మాణ తొలి అధ్యక్షులు తొట్ల మల్సూరును స్మరించుకుందాం. తొట్ల మల్సూర్ నల్గొండ జిల్లా తుంగతుర్తి తాలూక, నూతనకల్లు మండలం చిల్పకుంట గ్రామంలో 1924వ సంవత్సరంలో మల్లయ్య, కనకమ్మల తొలి సంతానం, నిరుపేద గీత కార్మిక కుటుంభంలో జన్మించారు. ఆయన చిన్నతనంలో పాలేరుగా జీవితాన్ని ప్రారంభించారు. నిజాం సర్కార్ ఏలుబడిలో విసునూరు దొరల కుటుంబాలు ఎర్ర పహాడ్, జెన్నారెడ్డి భూస్వాముల పెత్తందారి విధానం కింద గ్రామాలు నలుగుతున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఏర్పడిన గుత్ప సంఘంలో సభ్యుడిగా తన 17వ ఏట ఉద్యమంలో చేరారు. ఆనాటి సూర్యాపేట ప్రాంత కమ్యూనిస్ట్ ఆర్గనైజర్లు మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నర్సింహరెడ్డిల శిక్షణలో కమ్యూనిస్ట్ గెరిల్లాగా మారి దళసభ్యుడిగా పని చేశారు. మొదట బిఎస్ దళంలో ఉన్న మల్సూరు ఆ తరువాత దళనాయకుడి స్థాయికి ఎదిగారు. అనాడు ఆయుధాలలో ప్రధానమైన స్టెన్‌గన్ కేటాయించారు. దాంతో స్టెన్ గన్ మల్సూర్ గా గుర్తింపు పొందారు. నిజాం వ్యతిరేక పోరాటాలలో సూర్యాపేట, జనగాం తాలూకాలలోని ప్రధానమైన ప్రాంతాలకు వెళ్లి ప్రజల పక్షాన నిలిచిన గెరిల్లా దళం నాయకుడిగా దాదాపు 3 సంవత్సరాల పాటు పనిచేసారు. ఆత్మకూరు మండలం పాతర్లపాడులో ఎన్. కౌంటర్ గొట్టుముక్కుల గోపాల్‌రెడ్డి అశువులు బాయగా మల్సూర్తో పాటు మరో ఇద్దరు కార్యకర్తలు అరె స్టైనారు. సూర్యాపేట: పోలీస్ క్యాంపులో అనేక చిత్రహింసలకు గురైన తరువాత ఖమ్మం ఓపెన్ జైలుకు ఆయనను తరలించారు. అక్కడి నుండి కర్ణాటకలోని గుల్బర్గా జైలులో కొంత కాలం ఉంచి అటు తరువాత మహారాష్ట్రలోని జాల్నా జైలుకు పంపించారు.



పేదరికంతో చదువుసంధ్యలు లేని మల్సూరు జైలులో కమ్యూనిస్టు పార్టీ నాయకుల నేతృత్వంలో చదువు నేర్చుకున్నారు. దాదాపు 3వ తరగతి వరకు జైలులోనే నేర్చుకున్న అనంతరం ఆయన విడుదలైనారు. 1976 లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో 16 నెలలపాటు ఖమ్మం జిల్లాకు చెందిన చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, మంచిగంటి రామకిషన్ రావు, బోడెపూడి వెంకటేశ్వరావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, ఆనాటి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే ఎం. ఓంకార్ తో పాటు నల్గొండ జిల్లా నుండి నర్రా రాఘవరెడ్డి, కామ్రేడ్ తొట్ల మల్సూర్ వరంగల్ సెంట్రల్ జైలులో 17 మాసాలు నిర్బందించబడ్డారు.. ఆ కాలంలో ఆయన ఇంగ్లీషు చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. పాఠశాలకు వెళ్లకున్నా ప్రజా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యావంతుడిగా పేరు పొందిన తొట్ల మల్సూరు ప్రజా ఉద్యమాల నిర్మాణంలో కార్యకర్తలను కాపాడటం కోసం నిరంతరం కృషిచేశారు 1960వ దశకం నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ కొంత కాలం పాటు కల్లుగీత వృత్తిని కొనసాగించారు. పార్టీ పూర్తికాలం కార్యకర్తగా (హోల్‌టైమర్) మారి సూర్యాపేట, తుంగతుర్తి తాలూకాలో పార్టీ నిర్మాణంలో ప్రముఖపాత్రను పోషించారు. సి.పి.యం. పక్షాన ఆయన తుంగతుర్తి పంచాయితీ సమితికి 1979, 1983 లలో అధ్యక్షుడిగా దొరలపై పోటీ చేశారు. తన స్వగ్రామం చిల్పకుంట గ్రామ పంచాయతీకి సర్పంచిగా, ఎల్కపల్లి సింగిల్విండోకు చైర్మెన్‌గా రెండు పాను ఎన్నికయ్యారు. 1995లో నూతనకల్ జెడ్పీటీసీ సభ్యునిగా నల్గొండ జిల్లా పరిషత్కు ఎన్నికయ్యారు. ప్రజా ఉద్యమ క్షేత్రంలో అగ్రభాగాన నడిపిస్తూ తన కుటుంభ సభ్యులందరిని పార్టీ వైపునకు మరలించారు. కల్లుగీత కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ 1957సంలో ఖమ్మం జిల్లా గార్లలో జరిగింది. ఆనాడు వేలం పాటల విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో, గీతాకార్మికులు సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1978 లో సంఘాన్ని పునర్నిర్మాణం చేసి ఆగస్టు 25న హైదరాబాద్ లో రెండవ మహాసభ జరిగింది. దీనిలో రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1986లో జరిగిన 6వ మహాసభ వరకు కొనసాగారు. 11-3-1999 మరణించేవరకు సంఘం ఉపాధ్యక్షునిగా పనిచేశారు. గీతాకార్మికుల హక్కుల కొరకు ఆయన నిరంతరం పోరాడారు. ఆయన భార్య మల్లమ్మ 1966 నుండి పార్టీ సభ్యురాలుగా పనిచేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, కల్లుగీత కార్మిక సంఘం, మహిళా సంఘాలలో క్రియాశీలకంగా పనిచేశారు. ఆమె అత్మకూరు, నాగారం పంచాయితీ సమితికి కమ్యూనిస్ట్ పార్టీ తరపున కో-ఆప్షన్ సభ్యురాలుగా 3 సార్లు ఎన్నికయ్యారు. మల్సూరి గారి పెద్ద కుమారుడు ప్రజాశక్తి దినపత్రికలో జర్నలిస్టుగా ఆ తర్వాత అడ్వకేట్ గా పనిచేశారు. రెండవ కుమారుడు తొట్ల ప్రభాకర్ తుంగతుర్తి డివిజన్ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా పని చేశారు. చిల్పకుంట గ్రామం నూతనకల్లు మండలంలోని దాదాపు 20 గ్రామాలకు ఉద్యమ నిర్మాణంలో అండగా ఉంటూ పాటుపడుతుంది. నూతనకల్లు మండల కేంద్రంలో కామ్రేడ్ మల్సూరు పేరుతో స్మారక విజ్ఞాన కేంద్రంను నిర్మించారు. అది కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రంగా బాసిల్లుతున్నది.

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com

లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో లారీ ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు పత్తి వెంకటేష్, సయ్యద్ ఆసిఫ్, అజయ్, సంతోష్‌రెడ్డి, రవి, రాములు, నర్సిం హులు, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రఘు, వెంకటేశ్, బాలరాజు, సభ్యులు పాల్గొన్నారు.



మదర్‌డెయిరీ చైర్మెన్‌గా గుడిపాటి మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండల పరిధిలోని వేల్పుపల్లి గ్రామంలో మదర్‌డెయిరీ పాలసంఘం సొసైటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి మదర్‌డెయిరీ సొసైటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆయన్ను చైర్మెన్‌గా ఎన్ను కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాల సంఘం సభ్యులకు సొసైటీ అభ్యున్నతికి అందుబాటులో ఉంటూ నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో మదర్‌డెయిరీ ఎన్నికల అధికారులు ,సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ తరపున మండలఅధ్యక్షులు బొల్లపల్లి స్వామి, కార్యదర్శి కుంసోత్ శంకర్, గడుగు నర్సింహ ఆధ్వర్యంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గును గుంట్లకల్పనకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, అందులో 52,000 మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమం ,వీధిలైట్లు,వాటర్ సప్లై, వైకుంఠదామాలలో చెత్తాచెదారం తీసేయడం వంటి పనులు చేస్తున్నారన్నారు. వీరిలో అత్యధికులు దళితులు, బలహీన వర్గాల వారు పనిచేస్తున్నారన్నారు. నేటికీ పర్మినెంట్‌కు నోచుకోలేక తక్కువ జీతంతో పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి ఇన్సూరెన్స్ కూడా లేదన్నారు. రూ.8000 జీతంతో ఈ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరికి కనీసవేతనం ఇవ్వడం లేదన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-గుండాల



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గవ్వల ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలయ్య బీఆర్ఎస్‌కు చేసిన సేవలను గుర్తు చేశారు. ఐలయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం ఐలయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గడ్డమీది పాండరిగౌడ్,మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి నాయకులు బబ్బూరి సుధాకర్‌గౌడ్,తాంద్ర శోభన్‌బాబు, బండారి శ్రీనివాస్, పాయిలి శ్రీనివాస్,వట్టిపెల్లి రాజు, మేడ రామచంద్రు, అట్ల రంజిత్‌రెడ్డి,గడ్డమీది మహోదయ్ తదితరులు పాల్గొన్నారు.

24న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వంట చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 24వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వంట చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. విద్యార్థులకు వంట చేయాలంటే మొదటగా మధ్యాహ్న భోజన కార్మికులు దుకాణాలలో సరుకులను ఉద్దర తీసుకువచ్చి పిల్లలకు వంట చేసి పెట్టాల్సి వస్తుందన్నారు. తర్వాత నెలలు గడిచిన తర్వాతకి వారికి వంట సామగ్రి డబ్బులు ప్రభుత్వం ద్వారా అందుతాయన్నారు. కానీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి వారు పెట్టిన పెట్టుబడి కూడా సమయానికి ఇవ్వకుండా మధ్యాహ్న భోజన కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికే రూ.లక్షలలో అప్పులు తెచ్చి విద్యార్థులకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం కూడా ఇవ్వకుండా వెట్టి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-రామన్నపేట

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలపై ఈనెల 24న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య కోరారు. స్థానిక కే.జే భవన్‌లో శనివారం గ్రామ పంచాయతీ కార్మిక సంఘం, మధ్యాహ్న భోజన కార్మికుల మండల కమిటీ సమావేశం నాయకురాలు గంజి జయమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్య మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్మికులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఏండ్ల తరబడిగా వంట చేస్తున్నా చాలీచాలని జీతంతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలతో వంట చేయలేక అప్పులభారం మోస్తున్నారన్నారు. నెలల తరబడిగా వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకున్నా వానకు, ఎండకు, గాలికి ఆరుబయట వంట చేస్తూ కాలమెళ్లదీస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, మధ్యాహ్నభోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జినుక రమ, గంజి జయమ్మ, సరళ, సత్తమ్మ, సావిత్ర, సుగుణమ్మ, ధనమ్మ, బాలమణి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద రైతులకు రైతు రుణమాఫీ గొప్పవరం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు శనివారం పోచంపల్లి నేతాజీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వాలు రైతు రుణమాఫీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేశం,సామ మధుసూదన్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, తడక వెంకటేశం,రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లాలోని పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను తిరిగి యథావిధిగా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని కోరుతూ పూర్వ వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.పూర్వ వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని వివిధ శాఖలోకి వెళ్లిన పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను మాతృశాఖలోకి తీసుకొని రెవెన్యూ శాఖను బలోపేతం చేయాలని, వివిధ శాఖలలో పనిచేస్తున్న పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను వారి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ, కోశాధికారి కే .శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు దబ్బేట కృష్ణ,శ్రీరామ్, రమేష్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్,శంకర్,రాకేష్ సత్తయ్య, అజ్మత్‌పాషా, భిక్షపతి, సత్యనారాయణ, జహంగీర్‌అలీ ఉపేందర్, జ్యోతి నవనీత, తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు బావులను కార్పొరేట్‌శక్తులకు అప్పగించొద్దు

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



బొగ్గు బావులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని,సింగరేణికి బొగ్గు బావులను కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బొగ్గు బావుల ప్రయివేటీకరణను నిలిపివేయాలని జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వంలో తెలంగాణ నుండి గనులు భూగర్భ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి మంత్రి పదవి చేపట్టిన వెంటనే దేశవ్యాప్తంగా 67 బొగ్గు గనులను ప్రయివేట్‌పరం చేయడం సిగ్గుచేటన్నారు. దేశ సహజవనరులు ప్రజలకు చెందాల్సినవని, కానీ కొంతమంది కార్పొరేట్ శక్తుల లాభాల కోసం బొగ్గుబావులను ప్రయివేట్‌పరం చేయడం సరికాదన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బీజేపీ నాయకులు దేశ సహజవనరులను అమ్ముతూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. 139 ఏండ్ల కింద తెలంగాణలో ఉన్న సహజ వనరులైన సింగరేణి కోల్‌మైన్‌ను ప్రయివేట్‌పరం చేయడం కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ ఉదయభాగ్య,పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, నాయకులు సిలివేరు ఎల్లయ్య,పాలడుగు రవి,రాంబాబు,వరుణ్ పాల్గొన్నారు.

నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ పరీక్షను నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు రద్దు చేసి పరీక్షలు అనే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు పక్కదారి పట్టిచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తద్వారా నీట్ ర్యాంకులు తారుమారై గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయకుండా, ఎన్టీఏ ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేయగా హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయన్నారు. బీజేపీ రాష్ట్రాల్లో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎన్టీఏ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. తెలంగాణలో ఉన్న కేంద్ర మంత్రులు స్పందించకపోతే తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు కుక్కుట్ల శివాని, జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, ధరావత్ జగన్, భవ్య, నేహాల్, వరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి-చిట్యాల రోడ్డును నాలుగు లైన్లుగా మార్చాలని వినతి



నవతెలంగాణ-రామన్నపేట

భారీ వాహనాల, ఇతర వాహనాల రాకపోకలు ఎక్కువ కావడంతో బిజీ రోడ్డుగా మారి, ప్రమాద స్థాయికి చేరుకున్న భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరింప చేయాలని సీపీఐ(ఎం) రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసే ప్రధాన రహదారి సింగిల్ లైన్ ఉండటంతో ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. ఇప్పటికే అనేక రోడ్డు ప్రమాదాలలో పదుల సంఖ్యలో ప్రాణాలను రోడ్డు బలి తీసుకుందని, అనేకమంది క్షతగాత్రులయ్యారన్నారు. నిత్యం అనేక అంతర్రాష్ట్ర వాహనాలు ప్రయానిస్తూ రద్దీ పెరిగి ప్రమాదభరితంగా మారిందన్నారు. వెంటనే నిధులు కేటాయించి నాలుగు లైన్లరోడ్డుగా మార్చాలని, ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. నూతనంగా ఎంపీగా గెలుపొంది మొదటిసారిగా మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వినతిపత్రం అందజేసిన ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, నాయకులు కూరెళ్ళ నర్సింహాచారి, మామిడి వెంకట్‌రెడ్డి, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు,ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ళ లక్ష్మమ్మ పిట్టల శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్ తదితరులు ఉన్నారు.

వైద్యురాలు మానవత్వం లేకుండా వ్యవహరించడం సరికాదు

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట ప్రభుత్వాస్పత్రిలోని గైనకాలజిస్ట్ వైద్యురాలు గర్భిణుల పట్ల మాన వత్వం లేకుండా కర్కశత్వంగా వ్యవహరిస్తున్నారని రామన్నపేట ఎంపీటీసీ మహమ్మద్ రిహాన్, సిరిపురం ఎంపీటీసీ బడుగు రమేష్ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తెచ్చారు. నిండు గర్భిణులు వైద్య పరీక్షల కోసం వెళ్ళినప్పుడు ఆమె పరీక్షించి స్కానింగ్ తీసుకురావాలని అది కూడా చౌటుప్పల్‌కు వెళ్లి తీసుకోవాలని అంటున్నారని తెలిపారు. వేరే ల్యాబ్ నుండి తీసుకొచ్చిన రిపోర్టులను చూడకుండానే పేపర్లను నేలకేసి కొడుతున్నారని ఆరోపించారు. గర్భిణులు బస్సులు,ఆటోలు, ద్విచక్ర వాహనాలపై అంత దూరం వెళ్లడం ఎంత ప్రమాదమో గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఆస్పత్రిలో స్కానింగ్ ఉన్న రేడియాలో దిస్ లేకపోవడం వల్ల అందరు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆమెపై గర్భిణుల కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే జిల్లాస్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనే విధంగా మండల సర్వసభ్య సమావేశం తీర్మానం చేసి పంపాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ సంతోషకరమైన వార్త తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతులు జేజేలు పలుకుతున్నారని, వ్యసాయం దండుగ అనే సందర్భం నుండి వ్యవసాయ పండుగ చేసుకునే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి చేశారన్నారు. రైతులను అభివృద్ధి చెందవిధంగా ప్రభుత్వం చూస్తుందన్నారు. ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ కె.సాగర్‌రెడ్డి, ఎండి జైనోద్దీన్, ఎంఎస్.విజయకుమార్,బీమగాని హరిబాబు, బీజాని భాస్కర్, ముదిగొండ శ్రీకాంత్, వల్లెపు ఉప్పలయ్య, కూళ్ల నరసింహులు, మల్లెల శ్రీకాంత్, పోరల్ల సతీష్, దూడాల నాగరాజు, ఆంజనేయులు, అఖిల్,కర్రె అజయ్,పర్రె రమేశ్, ఎండి.బాబా, ఎండి.గౌస్, ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.



అర్హత లేని డాక్టర్లు ప్రజలకు వైద్యం చేయొద్దు

- జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఎల్.యశోద

నవతెలంగాణ-చౌటుప్పల్

అర్హత లేని డాక్టర్లు ప్రజలకు వైద్యం చేయవద్దని జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఎల్.యశోద తెలిపారు. శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.పాపారావు ఆదేశానుసారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని పలు ప్రయివేట్ ఆస్పత్రులను డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ కాటంరాజుతో కలిసి ఆమె తనిఖీచేశారు. క్లినిక్‌లు ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు ప్రకారం అనుమతి తీసుకోని ఆస్పత్రులను గుర్తించి సీజ్‌చేశారు. సాయిరాం ఎముకల ఆస్పత్రి, ప్రియాంక ఎముకల ఆస్పత్రి, సంజీవని ఫిజియోథెరపీ ఆస్పత్రి, అర్షమొలల ఆస్పత్రులను సీజ్ చేశామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ యశోద మాట్లాడుతూ అర్హత గల డాక్టర్ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని తెలిపారు. అర్హత లేని డాక్టర్లు అనుమతి లేని వైద్యశాలలను ఏర్పాటుచేసుకొని ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దన్నారు. అర్హత లేని డాక్టర్లు వైద్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



రామన్నపేటలో అన్నిరైళ్లు ఆపాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట రైల్వేస్టేషన్‌లో కరోనాకు ముందుమాదిరిగా అన్ని రైళ్లను ఆపాలని జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని స్థానిక ఎంపీపీ పూస బాలమణిబాలనరసింహ, రామన్నపేట షాదీఖాన అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ శనివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రామన్నపేట రైల్వేస్టేషన్‌లో సుమారు 7 రైళ్లు ఆగేవని, ప్రస్తుతం మూడు రైళ్లు మాత్రమే ఆగుతున్నాయన్నారు. గతంలో లాగా అన్ని రైలు ఆగేలా చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేను కోరామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-గుండాల

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్‌మండల నాయకుడు మొరిగాల ఉపేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పదేండ్లుగా ఆలేరు ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఆలేరు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ పొందిన వ్యక్తి,రాష్ట్రంలో 40 లక్షల జనాభా గల గొల్ల,కురుమల సామాజిక వర్గం నుండి ఐలయ్యకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందిన తర్వాత మొదటిసారిగా రామన్నపేట మండల కేంద్రానికి వస్తుండడంతో శనివారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పాటు ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పున్న రమేష్, పూస బాలకిషన్, నాయకులు గుత్తా నర్సింహారెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండి.రేహాన్, మాదూరి జ్యోతి రామచంద్రరావు, గోదాసు పృథ్వీరాజ్, అక్రమ్, పల్లపు రాములు, సాల్వేరు లింగం, రామిణి రమేష్, కొత్తపల్లి అబ్రహంకుమార్, కొమ్ము శేఖర్, గర్దాసు సురేష్, గుండు శివ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com



ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ నార్కట్ పల్లి వివేరా హోటల్ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండల అభివృద్ధి కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి ఇచ్చిన హామీలకు అమలవుతాయని ఆశతో మండలంలోని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కాలయాపన చేయకుండా వెంటనే హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి, చేకూరి బిక్షం, ఎండి సిద్దిక్, రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడికి పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

- **కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున**

నవతెలంగాణ-నల్లగొండ



నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతపల్లి గ్రామంలో చెంచు మహిళను అక్రమంగా నిర్బంధించి 10 రోజులపాటు లైంగికదాడికి పాల్పడ్డ ఇద్దరు దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బండి వెంకటేష్ యాదవ్ శివ మహిళను చిత్రహింసలకు గురిచేశారని పేర్కొన్నారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డ దుర్మార్గులు కాంగ్రెస్ మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో ఇసుక అక్రమం దందా నడిపే వెంకటేష్ అరాచకాలకు అంతే లేదని తెలిపారు. నాలుగు ట్రాక్టర్లు, ఒక జేసీబీ కలిగి ఉండి జూపల్లి కృష్ణారావు మంత్రి అండ దండలతో ఇసుక మాఫియా డాన్‌గా మారి ఎలాంటి ఎదురు, బెదురు లేకుండా తిరుగుతున్నాడని తెలిపారు. వెంటనే దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, నాయకులు రుద్రాక్ష యాదగిరి, గండి జమదగ్ని, తదితరులు పాల్గొన్నారు.

సోమవారం నాటి జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమం రద్దు

- **15 రోజుల తర్వాత జిల్లా స్థాయి ప్రజావాణికి పంపాలి**
- **కలెక్టర్ నారాయణరెడ్డి**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఈ సోమవారం జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం నుండి మండల స్థాయిలోనే జిల్లా స్థాయిలో నిర్వహించినట్లుగానే ప్రజావాణి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నందున జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిర్యాదుదారులు జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ వారం నుండి నల్గొండ జిల్లాలోని 33 మండలాలతో పాటు, నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ మున్సిపాలిటీలలో సైతం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆయా మండలంలోని ప్రజలు వారికి సంబంధించిన ఫిర్యాదులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. మండల స్థాయిలో సైతం జిల్లాలో మాదిరిగానే ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుందని, మండల స్థాయిలో అన్ని రకాల సమస్యలను ప్రజావాణిలో సమర్పించవచ్చని తెలిపారు. ముఖ్యంగా అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలతో పాటు, భూములు, ఇతర సమస్యలను సైతం ఈ ప్రజావాణి కార్యక్రమాల్లో సమర్పించవచ్చని పేర్కొన్నారు.మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరుగుతుందని, మండల ప్రత్యేక అధికారి తహసిల్దార్, మండల విద్యాధికారి, వ్యవసాయ అధికారి, ఏపిఎం తోపాటు,ఇతర అధికారులు మండల ప్రజావాణి కార్యక్రమంలో ఉంటారని, జిల్లాలో మాదిరిగానే ఫిర్యాదుదారులకు రసీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకాక ప్రతి ఫిర్యాదుకు ఒక ఒక ఐడి నెంబర్ ను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ ఫిర్యాదులు 15 రోజుల తర్వాత జిల్లా స్థాయి ప్రజావాణిలో సమర్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో తిరిగి ప్రజావాణి కార్యక్రమం ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ఆయన స్పష్టం చేసారు.

ప్రహరీ గోడ నిర్మించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూమికి ప్రహరీగోడ నిర్మించాలని వెలిమినేడు గ్రామం ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశ బోయిన స్వరూపనరసింహ శనివారం ఒక ప్రకటనలో కోరారు. భూమికి సంబంధించిన విషయంపై అనేకసార్లు అధికారులకు వివరించిన ఇప్పటివరకు దాని గురించి పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

- **డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్**

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. పరిశ్రమల కాలుష్యంతో స్థానికులు ఇబ్బంది పడుతుంటే ఉద్యోగాలు మాత్రం స్థానికులకు ఇవ్వడం లేదన్నారు. పీజీ ,డిగ్రీ చేసిన వాళ్ళ అనేక మంది ఉన్నా ,వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. యువతకు శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలి ,వెంటనే స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్ ,డివైఎఫ్ఐ నాయకులు ఆడపు రమేష్, గోలి సాయికిరణ్ ,ఆరూరి పవన్ ,ఆడపు మహేష్, గడ్డం దత్తాత్రేయ ,వీరమల్ల జితేందర్ ,నాని తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని..

ప్రయివేటు పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలో ప్రభుత్వ నిబంధనలకు పాటించకుండా నడుస్తున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రయివేట్ పాఠశాలు ప్రభుత్వ విద్యా విధానాలను అనుసరించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, పూర్తిస్థాయి పరిమితులు లేకున్నా కూడా సీబీఎస్సీ పేరుతోటి విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనాలను పాటించని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి మిరియాల భరత్ , యాట గణేష్, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు చేకూరి బిక్షం, ఎండి సిద్ధిక్, రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేసిన విద్యార్థి యువజన నాయకులను విడుదల చేయాలి

- **యువజన సంఘాల జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు**

నవతెలంగాణ-సూర్యాపేట

నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ఎన్టియే ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముట్టడికి ప్రయత్నించిన ఐక్య విద్యార్థి, యువజన సంఘాల నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని వెంటనే వారిని విడుదల చేయాలని యువజన సంఘాల జిల్లా కన్వీనర్ జె. నరసింహారావు శనివారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మిగిల్చిన కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి కి వ్యతిరేకంగా హైదరాబాద్ పట్టణంలోని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడిని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సరైనది కాదని పేర్కొన్నారు. విద్యార్థుల పక్షాన యువకుల, నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్నటువంటి నాయకులను వెంటనే విడుదల చేయాలని నీట్ ప్రశ్నపత్రాల లీకేజి మూలంగా అన్యాయానికి గురైన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నీట్ పరీక్షలను తిరిగి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు .

ఉంద్రుగొండలో సుదర్శనహోమం

నవతెలంగాణ-చివ్వెంల



క్రోధినామ సంవత్సర జ్యేష్ఠమాస పౌర్ణమి సందర్భంగా మండలంలోని శ్రీ ఉంద్రుగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయములో శ్రీ సుదర్శన సహిత శ్రీలక్ష్మీనరసింహ హోమం నిర్వహించారు. పురోహితులు శ్రీమాన్ కిరణ్ కుమారాచార్యులు యాజ్ఞీకములో ఆలయపూజారులు శ్రీమాన్ కృష్ణమాచార్యుల సహకారంతో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిపించారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన 13 మంది దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరము తీర్థప్రసాదములతోపాటు సుమారు 200 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణకుమార్ ఆధ్వర్యంలో నేడు (ఆదివారము) జరిగే జ్యేష్టాభిషేకానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మాదారం గ్రామానికి బస్సును పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బీబీనగర్ మండలం మాదారం గ్రామానికి బస్సును పునరుద్ధరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్ కోరారు. శనివారం బస్సును పునరుద్ధరించాలని కోరుతూ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నడిచే బస్సు కరోనా కారణంగా నిలిపివేశారని, కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి బస్సు రాకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిరివేణికుంట, మాదారం, రావిపహాడ్, రావిపహాడ్‌తండా, ముగ్దుంపల్లి, గొల్లగూడెం గ్రామాల ప్రజలు ఉద్యోగరిత్యా, వందలాదిమంది విద్యార్థులు తమ చదువుల కోసం నిత్యం భువనగిరి జిల్లాకేంద్రానికి ప్రయాణిస్తుంటారని తెలిపారు.వేళకు ఆటోలు రాక, బస్సు సౌకర్యం లేక గంటల తరబడి రోడ్ల వెంట ఆటోల కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. గ్రామానికి బస్సు రానప్పుడు ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు ఎలా ఉపయోగించుకుంటారని ప్రశ్నిం చారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్ పాల్గొన్నారు.



పందిర్లపల్లి చెరువును కబ్జా నుంచి కాపాడాలి

- **సోమవారం నుండి ఆమరణ నిరాహార దీక్ష**

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణ శివారులోని పందిర్లపల్లి చెరువు రోజు రోజుకి కబ్జాలకు గురవుతుందని సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్‌రాజు, పందిర్లపల్లి చెరువు సొసైటీ సభ్యులు గోపనబోయిన వెంకన్న, గండేల శ్రీనివాస్, పొడిచేటి నరేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కబ్జాకు గురవు తున్న ఆ చెరువును పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుండి పెద్ద చెరువు బోటింగ్ వద్ద సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో ముకుమ్మడిగా ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లుగా తెలిపారు.



సుమారు 800 ఎకరాల విస్తీర్ణం లో ఉన్న చెరువు నేడు 500 ఎకరాల చెరువుగా కూడా కనబడట్లేదన్నారు. గతంలో ఈ చెరువులో 15 లక్షల చేప పిల్లలు వదిలేవారమని, అలాంటిది ఇప్పుడు ఐదు లక్షల చేప పిల్లల్ని మాత్రమే వదులుతున్నామని దీనివల్ల సొసైటీ సభ్యుల కుటుంబాలకు పూట గడవని పరిస్థితి ఏర్పడ్డదన్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఈ చెరువుకి సేత్వార్‌లో ఉన్న విస్తీర్ణం ప్రకారం, నక్షలో ఉన్న హద్దుల ప్రకారం పెద్ద చెరువుకి బౌండరీస్ ఫిక్స్ చేయాలని, అప్పటివరకు ఈ నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే.ఖాజా, అన్నపూరి శ్రీను, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఆప్షన్ 3ని వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఆప్షన్ 3ని వెనక్కి తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆప్షన్ ఒకటినే ఎంచుకోవాలని, ప్రజలకు నష్టం చేసి ఆప్షన్ 3 వెంటనే ఉపసహరించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్షన్ 3ని ఎంచుకోవడంతో సుమారు 3 వేల మంది మధ్యతరగతి ప్రజలు వారి స్థలాలను అలాగే ఇండ్లను కొల్పేయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



పట్టణాన్ని రెండు ముక్కలు గా చేసే ఈ రోడ్డు వేయవద్దన్నారు. రాత్రికో మాట పొద్దున ఒక మాట మంత్రి మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ధర్నాలతో ఊరుకోం మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మొర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పార్లమెంట్ కోకన్వీనర్ పిల్లి రామరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి చెనవోని రాములు,పోతేపాక లింగస్వామి,కోశాధికారి ఫకీరు మోహన్‌రెడ్డి,అధికార ప్రతినిధి పెరిక మునికుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి,నల్లగొండ మండల అధ్యక్షుడు బొగరి అనిల్ కుమార్, భూ నిర్వాసిత బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన డీసీఎంఎస్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్‌గా కేతెపల్లి పీఏసీఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నల్లగొండ పట్టణానికి చెందిన కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, కోమటిరెడ్డి సందీప్‌రెడ్డి, సంజీవ్‌రావు ఆయనకు పూలబొకే అందించి శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు.

రైతు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం

నవతెలంగాణ-సూర్యాపేట

రైతన్న కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండ గా ఉంటూ తెలంగాణ రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘట్టం అని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ ఏదైన ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఏరువాక పౌర్ణమి రోజునే రైతులకు రుణమాఫీ చేసి బరువు దించిన ప్రభుత్వానికి, రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతన్న లకు అండ ప్రజా ప్రభుత్వం అని రుణమాఫీ విధివిధానాలు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి మండలికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రతి రైతు తో కలిసి సంబరాలు చేసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ అధ్యక్షునికి ఘనసన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామివారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వల్లకాటి బాబురావును, కమిటీ సభ్యులను ఘనంగా శనివారం ఆలయ వైస్‌చైర్మెన్ రాచకొండ స్వామి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, బిజ్జాల ఆంజనేయులు, చింతపండు శ్రీధర్‌రావు, ఉప్పల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన నిలిచి పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైతుల పక్షాన నిలిచి పనిచేస్తున్నది, కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన వ్యవసాయ శాఖ అధికారులతో రివ్యు సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా,అన్ని మండలాల,గ్రామాల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ధాన్య ఉత్పత్తి పెంచాలని అధికారులకు కోరారు. వ్యవసాయ శాఖపై పూర్తి స్థాయి రివ్యు నిర్వహించి రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా చూడలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ అనే విధంగా వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన మాట ప్రకారం నిన్న జరిగిన కేబినెట్ భేటిలో 2 లక్షల రైతు రుణమాఫికి నిర్ణయం తీసుకోవటం చాలా సంతోషమన్నారు.12-డిసెంబర్ -2018 నుండి 9-డిసెంబర్- 2023 మధ్యలో తీసుకున్న రైతులవి రుణమాఫీ అవుతాయన్నారు. రైతు భరోసాకు మంత్రి వర్గ ఉపసంఘం నియమించామన్నారు. అర్హులైన వారందరికీ రైతు భరోసా వస్తుందన్నారు.రైతులకు,ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలు వ్యవసాయశాఖ ఉద్యోగులు, అందుకే మొట్ట మొదలు రివ్యూ నిర్వహిస్తున్నామున్నారు.రైతు బిడ్డగా వ్యవసాయంలో ఉన్న కష్టనష్టాలు నాకు తెలుసన్నారు.రైతువేదికలను ఉపయోగించి ఏఈఓలకు అవగాహనా సదస్సులు నిర్వహించి, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు ,సలహాలు ఇవ్వాలన్నారు.కొన్ని రైతు వేదికలు పూర్తి స్థాయిలో నిర్మాణంకాలేదని, పూర్తి అయినవాటిని కొన్నీ మరమ్మతులు చేయిస్తానని తెలిపారు.రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకాలు ప్రారంభ మవుతున్నందున నియోజకవర్గంతో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా ఏఈవోలు అప్రమత్తంగా ఉండాలన్నారు.రైతుల ప్రతి పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని అడిగారు.ఈ సీజన్ ప్రారంభమైనందున విత్తనాలు, ఎరువులు సరిపడా ఉన్నాయా అని అడిగారు.రైతులకు సబ్సిడీపై ఏమైనా వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉన్నాయా అని తెలుసుకున్నారు . నియోజకవర్గంలో క్లస్టర్లకి ఏఈవోలు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు.పంటలకు తెగులు సోకితే రైతులకు ఇచ్చే సలహాల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా సహాయం కావాలంటే మా దృష్టికి తీసుకువస్తే మంత్రులతో చర్చించి సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు.రైతులను ఒకే రకమైన పంటలు (వరి, పత్తి) కాకుండ పంట మార్పిడి చేపించి కొత్త రకాలైన వాణిజ్యపంటలు వేసుకునే విధంగా ప్రోత్స హించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ, ఏడీఏ వెంకటేశ్వరరావు, పద్మావతి, ఆలేరు, గుండాల, మోటకొండూర్, ఆత్మకూరు, బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, రాజపేట మండలాల ఏవోలు దీప్తి ,లావణ్య, సుజాత ,పద్మ, దుర్గాదేవి, మాధవి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, ఎంఎ.ఎజాజ్ ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, వార్డు కౌన్సిలర్ గుప్తశమంతరెడ్డి, ఈవోలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడుగంటిన జలాశయాలు

- **వర్షం కోసం ఆయకట్టు రైతుల ఎదురుచూపులు**

నవతెలంగాణ-హుజూర్‌నగర్



జూన్ నెల చివరివారం వస్తున్న వర్షాలు సకాలంలో సక్రమంగా కురకవపోవడం వల్ల సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. నాగార్జునసాగర్ శ్రీశైలం జలాశయాల్లో కూడా నీరు లేకపోవడం మూలంగా నాగార్జునసాగర్ పరిధిలోని కుడి,ఎడమ కాలువల పరిధిలోని రైతుల వ్యవసాయం ఖరీఫ్‌లో కూడా ప్రశ్నార్ధకంగా మారుతుంది.గతేడాది కూడా సాగర్‌లో సరైన నీరు రాకపోవడం వల్ల ఖరీఫ్‌లో సాగర్ జలాశయానికి ఆశించిన స్థాయిలో నీరు రాకపోవడం వల్ల సక్రమంగా నీటి విడుదల జరగలేదు.ఫలితంగా వందకు వందశాతం సాగు కావాల్సిన ఆయకట్టు గత సంవత్సరం ఖరీఫ్‌లో 60 శాతం వరకు రబిలో 50 శాతం కంటే తక్కువనే సాగైంది.ఈ సంవత్సరం కూడా జూన్ మాసం పూర్తిగా వస్తున్న నేటి వరకు కృష్ణాపరివాహక ప్రాంతంలో సరైన వర్షాలు కురవడం లేదు.సాగర్ జలాశయానికి నేటి వరకు ఒక చుక్క నీరు కూడా రాలేదు. పరిస్థితి ఇదే విధంగా ఉంటే ఈ సంవత్సరం కూడా పంటలు సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో పంటలు పండక రైతులు నష్టపోవాల్సి వస్తుంది.వ్యవసాయాన్ని నమ్ముకుని ఉన్న ఈ ప్రాంత రైతులు వేరే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయక, సాగర్ నీరు రాక నష్టపోతున్నారు. ఈసారి రుతుపవనాలు సకాలంలో వస్తాయని వాతావరణ శాఖ వారు తెలియజేసినప్పటికీ అది జరగలేదు సాగర్ జలాశయం కుడి,ఎడమ కాలువ పరిధిలో 22 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఎడమ కాలువ పరిధిలో పది లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.కోదాడ హుజూర్నగర్ సబ్ డివిజన్ పరిధిలో లక్షా20 ఎకరాల ఆయకట్టు ఉంది. గత సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్‌లో సాగునీరు రాకపోవడంతో రైతులు గత్యంతరం లేక అధిక పెట్టుబడులు పెట్టి బోర్లు బావులు, విద్యుత్తు మోటార్ల కనెక్షన్లు తీసుకుని వారికున్న పొలాల్లో 50 శాతం మాత్రమే సాగు చేయగలిగారు.రబీలో సాగు చేసిన పంటలు కూడా చేతికి రాక నష్టపోయారు.రోజురోజుకు వ్యవసాయం అధిక పెట్టుబడులతో భారంగా మారుతుంది వరి పంటకు ముఖ్య ఆధారమైన నీరు రాకపోవడంతో రైతులు మరింత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఇప్పటికే కురిసిన కొద్దిపాటివర్షాలతో రైతులు దుక్కులు సేద్యం చేసుకుని సిద్ధంగా ఉన్నారు. నారుమడులు దున్నుకొని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.గత సంవత్సరం రెండు సీజన్‌లో కూడా సాగర్ నీరురాకపోవడంతో ఈ ప్రాంతంలో బోర్లు మోటార్లతో వ్యవసాయం చేయటంతో భూగర్భజలాలు కూడా అడుగంటి పోయాయి.ఈసారి సరైన వర్షాలు రాకపోయినట్లయితే బోర్లు,బావుల కింద కూడా నీరు దొరికే పరిస్థితి లేదు.ఇప్పటికే ఆయకట్టు చివరి భూమి రైతులు సాగర్ నీటిపై ఆశలు వదులుకొని మెట్టపంటలు సాగు చేసుకుంటున్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో సంబురాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.రెండు లక్షల వరకు రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయాలని కేబినేట్ మీటింగ్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శనివారం సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు వంగవీటి రామారావు,మాజీ సర్పంచ్, డీసీసీ ఉపాధ్యక్షులు పార సీతయ్య పాల్గొని స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా రుణమాఫీ విడతల వారీగా చేయడంవల్ల అవి వడ్డీకే సరిపో యిందన్నారు.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. రైతులపక్షాన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు షేక్ ముస్తఫా, కిసాన్ సెల్ వివిధ మండలాల అధ్యక్షులు గోపాల్, భూక్యా రవి, కొలిశెట్టి బుచ్చి, పాపయ్య, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల శ్రీను, అలీబాయ్, మైలారిశెట్టి సాయి, సైదయ్య,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రమౌళి మృతికి నివాళి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డ్ కు చెందిన వనం చంద్రమౌళి గుండెపోటు తో మరణించగా మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ ఆయన మృతదేహం పై పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోతుల రవీందర్, కొండా శ్రీను , రాచకొండ వెంకన్న, నడికుడి వెంకన్న, అమీర్ పాషా, అంజయ్య, గుడుగుట్ల సైదులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు బిల్లులు చెల్లించాం

- ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి

నవతెలంగాణ- పెద్దవూర

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి కూరగాయల కొనుగోలు ఖర్చుల నిమిత్తం జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టులకు బిల్లులను ఈ ఏడాది ఫిబ్రవరి 2024 సంవత్సరం వరకు చెల్లించబడినట్టు ఐసీడీస్ పీడీ సక్కుబాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా రెండు నెలలకు ఒకసారి జిల్లాలోని ప్రాజెక్టుల వారీగా గ్యాస్ బిల్లులను కూడా చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు.అంతే కాకుండా అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన రిజిస్టర్ లను అవసరమైన మేరకు 2021 వరకు పంపిణీ చేశామని అనంతరం ఉన్నతాధికారుల ఆదేశం మేరకు రికార్డులతో పని లేకుండా వివరాలను నేరుగా ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని తెలిపారు.

పాల రైతుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పాల రైతుల పెండింగ్ పాల బిల్లులని వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో విజయ డెయిరీ డీడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా సహకార పాడి పరిశ్రమ నమ్ముకుని జీవనం సాగిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లాలోని వేలాదిమంది పాడి రైతుల, అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.పాల బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల, బిల్లులు రాక, పోషణ కష్టంగా మారిందన్నారు. పశుగ్రాసం పశువుల దాణా ధరలు విపరీతంగా పెరిగి అప్పులు చేసి పశుపోషణ చేస్తున్నామని, పాల ఉత్పత్తి జీవనాధారంగా ఉన్న మా పాడి రైతుల కుటుంబాలు నెలల తరబడి పాల బిల్లులు రాక, పిల్లల చదువులు కుటుంబ పోషణగా కష్టంగా మారిందన్నారు.పాల రైతుల పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహకార పాడి పరి శ్రమను నమ్ముకొని జీవనం గడుపుతున్న పాడిరైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని, పాల రైతులకు ప్రతి లీటర్‌కు 5 రూపాయల ఇన్సెంటివ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డెయిరీ ఫామ్ యజమానులకు, కనీసం బావుల వద్ద పశువులు పెంచుతున్న పాల రైతులకు ఉచిత విద్యుత్‌సరఫరా చేయాలని, పాడి పశువులకు ఉచిత ఇన్సూరెన్స్ పథకం అందించాలని కోరారు. గడ్డి కట్టర్ మిషన్లు, పాలు పిండే మిషన్, పశువుల దాణా 50శాతం సబ్సిడీతో అందించాలని కోరారు.అనంతరం కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు పాలరైతులు వినతిపత్రం అందజేశారు.స్పందించిన కలెక్టర్ వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తొలుత భువనగిరి జిల్లాకేంద్రంలోని విజయ డెయిరీ డీడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బస్వాపురం, పాల ఉత్పత్తిదారుల చైర్మెన్ కోయగూర మల్లికార్జున్, నమాత్‌పల్లి ఉత్పత్తిదారుల చైర్మెన్ ఎల్లాంల వెంకటేశం, నరాల చంద్రయ్య, చిక్కుల్లపాండు, రాసాలరాజు, మచ్చ భాస్కర్, రాసాల నవీన్, కోయకూర కర్ణాకర్, పూస రాములు,స్వామి, నోముల రమేష్, ఎనబోయిన అనిల్, గాండ్ల నర్సింహ, నోముల లక్ష్మీనారాయణ, గువ్వ కొండల్ పాల్గొన్నారు.

పేదల పాలిట సంజీవని ఐకాన్

- తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 సూపర్ స్పెషాలిటీ విభాగాలు కలిగిన ఏకైక ఆసుపత్రి
- అన్ని రకాల ఇన్సూరెన్స్‌లతో మెరుగైన చికిత్స
- పేదల కోసం ప్రత్యేక క్యాంపులు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానంతో ప్రజలు నేడు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజూ ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం.. సర్కారు దవాఖానల్లో మెరుగైన వసతులు కల్పించి వైద్యులను అందుబాటులో ఉంచడంతో అక్కడ కూడా రోగుల సంఖ్యల పెరుగుతున్నది. దీంతో కొందరు ప్రైవేటు దవాఖానలకు వెళు న్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ డాక్టర్ ఫీజుతో కలిపి వివిధ రకాల టెస్టులకు వేల రూపాయలు ఖర్చవుతున్నాయి.ప్రైవేటు దవాఖానల్లో అడుగు పెట్టాలంటే వేలు, లక్షల రూపాయలు చేతిలో పట్టుకోవాలి. ఇలాంటి తరుణంలో పేద, గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిందే 'ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.వైద్య ఖర్చులు పెరిగిన నేపథ్యంలో పేద ప్రజలకు తక్కువ ఫీజుతో సేవలు అందించేందుకు నల్లగొండ జిల్లా కేంద్రంలో 2022 డిసెంబర్ లో ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎర్పాటయింది. ఇతర ఆసుపత్రుల కంటే తక్కువగా ఫీజులు తీసుకుంటున్న ఐకాన్ ఆసుపత్రి వైద్యులు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు ప్రాధాన్యమిస్తున్నారు.

ఇప్పటివరకు అనేక శిబిరాలను కూడా నిర్వహించారు. తక్కువ ఫీజు తీసుకొని అనేక రకాల వైద్య చికిత్సలను పేద ప్రజలకు అందిస్తున్న ఐకాన్ ఆసుపత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల మనన్ను ను పొందింది.



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు సూపర్ స్పెషాలిటీ విభాగాలు కలిగిన ఏకైక ఆసుపత్రి గా పేరుగాంచింది. పేద ప్రజల పాలిట సంజీవని గా నిలిచింది.

అందించే వైద్య సేవలు...

ఐ కాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అనేక రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి కార్పొరేట్ ఆసుపత్రులలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పొందే వైద్య సేవలను నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు చికిత్స అందిస్తున్నారు. న్యూరో ఫిజీషియన్, న్యూరో సర్జన్, కార్డియాలజిస్ట్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, యూరాలజీ, క్రిటికల్ కేర్, ఆర్థో జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ విభాగాలు వేరువేరుగా ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, మూర్ఛ, పక్షవాతం, తలలో రక్తస్రావం ఇలాంటి ప్రమాదకర పరిస్థితులలో కూడా ఐకాన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించి ఎంతోమందికి జీవం పోశారు.

ఆరోగ్యశ్రీ సేవలు..

ఆర్థో, కార్డియో, యూరాలజీ, గ్యాస్ట్రో సర్జరీ, తో పాటు ఓపెన్ హార్ట్ సర్జరీకి కూడా ఆరోగ్యశ్రీ ద్వారా సేవలను అందుబాటులో ఉన్నాయి.

అరుదైన చికిత్సలు..

బ్రెయిన్ ట్యూమర్ కేసులు, పేస్ మేకర్ వేయటం, కెరోటిడ్ ఎడాప్టమి, స్పైన్ సర్జరీలు, జాయింట్ రీప్లేస్మెంట్, ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీలు ఇలా ఎంతోమందికి విజయవంతంగా చికిత్సలు చేసి ఎన్నో కుటుంబాలలో వెలుగు నింపారు. ఇటీవలే గుండెపోటు తో ఆసుపత్రికి వచ్చిన 20 ఏళ్ల యువకునికి సిపిఆర్ చేసి బ్రతికించారు. ఇదే కాకుండా ఎంతోమందిని ప్రాణాపాయ స్థితిలో నుండి కాపాడి ప్రాణదానం చేసిన ఘనత ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఉంది.

అధునాతన ల్యాబ్ లు...

సిటీ స్కాన్, క్యాత్ ల్యాబ్, డయాలసిస్ తో పాటు అధునాతన లాబరేటరీ అందుబాటులో ఉంది.

గ్యాస్ట్రో సమస్యలకు ప్రత్యేక క్యాంపు...

డాక్టర్ వై శశింద్ర సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా అన్ని రకముల గ్యాస్ట్రో సమస్యలకు మే 20 నుంచి జూన్ 30 వరకు ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు. ఇందులోఉచితంగా నే ఓపి చూస్తారు. ఎండోస్కోపీ కూడ అతి తక్కువ ఖర్చుతో చేస్తారు. అవసరమైన వారికి ఉచితంగానే ఆపరేషన్ కూడా చేసే వెసలుబాటు ఉంది. కేవలం రక్త పరీక్షకు అయ్యే ఖర్చు, మందులను తీసుకుంటే సరిపోతుంది. ఉమ్మడి నల్గొండ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఐ కాంట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు కోరుతున్నారు.

నకిరేకల్‌లో బడిబాట ప్రదర్శన

నవతెలంగాణ-నకిరేకల్

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు బడిబాట ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు మండల విద్యాధికారి నాగయ్య స్థానిక ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేవీపీఎస్ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ట శివకుమార్

నవతెలంగాణ-నాంపల్లి

సమాజంలో అట్టడుగున ఉన్న నిమ్న జాతులు సమగ్రాభివృద్ధి చెందాలంటే సమాజంలో వస్తున్న మార్పులను అందుకోవాల్సిన అవసరం ఉందని దానికోసమే విజ్ఞాన తరగతులు ఈ నెల 26, 27న నిర్వహిస్తున్న కేవీపీఎస్ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ కోరారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. దళిత , గిరిజనులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు బడ్జెట్ కేటాయింపులు లేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో దళితవాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. దళిత, గిరిజన సమస్యలపై సమగ్రంగా చర్చించుటకు రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 200 మంది కెవిపిఎస్ కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కె.వి.పి.ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల నరసింహ, కుర్వాటి శ్రీను, యాదయ్య, రాజశేఖర్, యేసయ్య వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో స్టేషనరీ పుస్తకాలు పట్టివేత

- పుస్తకాల పేరుతో విద్యావ్యాపారం అరికట్టాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు

నవతెలంగాణ-వలిగొండ



మండలకేంద్రంలోని మాంటిస్సోరి ప్రయివేట్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తనిఖీ నిర్వహించగా పాఠశాలలో స్టేషనరీ పుస్తకాలు అమ్మకాలు జరుగుతుండడంతో వెంటనే ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ పుస్తకాలు తీసుకొని ధర్నాకు దిగారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ విద్యా అనేది వ్యాపారంగా మలుచుకొని అంగట్లో సరుకుల మాదిరిగా ఇష్టానుసారమైన ధరల ఫీజులతో పుస్తకాలు అమ్ముతున్నారని విమర్శించారు.ఒకవైపు ప్రభుత్వం ఎక్కడ స్టేషనరీ పుస్తకాల అమ్మకాలు చేయొద్దని,సర్క్యులర్ జారీ చేసినప్పటికీ ఏమాత్రం ప్రభుత్వ నియమాలు నిబంధనలు పాటించకుండా పుస్తకాలతో బ్యాగులతో పాటు రూ.వేలకు వేలు దోచుకుంటు న్నారన్నారు.పేద మధ్యతరగతి తల్లిదండ్రులను వారి పిల్లలకు పుస్తకాలు కొనుగోలుచేయాలంటే అనేక రకాల ఆర్థికఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఒకటోతరగతి విద్యార్థి పాఠ్యపుస్తకాలకు రూ.3700 తీసుకుంటున్నారన్నారు.రూ.వేలకు వేలు ఫీజులు కట్టాలంటే పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మండలవిద్యాధికారి ఈ స్టేషనరీ బుక్కులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే మండల విద్యాధికారి స్పందించి వారి బృందంతో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్, కార్యదర్శి సాయివినయ్, చంద్రశేఖర్, పవన్,ఫర్దిన్ పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో .. అన్ని సమస్యలనూ పరిష్కరించుకుందాం

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి
- ప్రభుత్వ పాఠశాలలను బతకనిద్దాం
- స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-రామన్నపేట

నియోజకవర్గంలో నెలకొన్న ప్రతి గ్రామంలోని సమస్యలన్నిటిని క్రమ పద్ధతిలో అందరం కలిసి పరిష్కరించుకుందామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గాలలోని గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం వివరాల నివేదికను తయారు చేయమని అధికారులకు తెలపడంతో పాటు వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఎన్నికల సమయంలో రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆస్పత్రిగా పెంచడానికి హామీ ఇచ్చామని ఆ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమం చాలా విజయవంతంగా సాగుతుందని ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేసి పాఠశాలల్లో నమోదు శాతం పెంచాలన్నారు ప్రైమరీ విద్య చాలా ముఖ్యమన్నారు.ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసే చాలెంజిగా తీసుకొని పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరడానికి తల్లిదండ్రులకు ఏ రకమైన హామీ ఇస్తే పిల్లలను పాఠశాలకు పంపుతారో చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అందరం కలిసి బతకనిద్దామని పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక వెసులుబాటు కలిగేలా పనిచేద్దామన్నారు. స్థానిక ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహా మాట్లాడుతూ మండలంలోని సమస్యలు పరిష్కారమై ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి అంటే అందరం కలిసి ఉండాలని, తారతమ్య భేదం లేకుండా ఐక్యమత్యంతో పని చేస్తే సమస్యలు పరిష్కారమై అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని మండల సర్వసభ్య సమావేశం ఘనంగా సత్కరించింది. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీడీవో యాకూబ్‌నాయక్, తహసీల్దార్ లాల్ బహదూర్, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్ చైర్మెన్‌నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ, మాడూరి జ్యోతి రామచంద్రరావు, ఏనుగు పుష్ప వెంకట్‌రెడ్డి, గోగు పద్మ సత్తయ్య, మహమ్మద్ రెహాన్, వేమవరం సుధీర్‌బాబు, బడుగు రమేష్, వివిధ శాఖల అధికారులు కంచి నరసింహ, వెంకటేశం, రాంప్రసాద్, డాక్టర్ శాంతి బాబు, డాక్టర్ అశ్విన్‌కుమార్, ప్రశాంత్‌రెడ్డి, గాలయ్య, సీడీపీఓ శైలజ పాల్గొన్నారు.

జులై 7న వరంగల్ లో మాదిగల ఆత్మగౌరవ కవాతు

నవతెలంగాణ-నిడమనూరు

జులై7న వరంగల్‌లో మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహించనున్నట్టు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధికార ప్రతినిధి , నియోజకవర్గ ఇన్‌చార్జి మడుపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మాదిగ పల్లెలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ వరంగల్ కేంద్రానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ప్రధన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ జిల్లా నాయకులు ఏర్పుల వెంకటయ్య మాదిగ మడుపు శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు, నాయకులు ఏ.నాగయ్య మాదిగ, రవికుమార్, వెంకట్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రెడ్డీస్ వారి హెల్త్ క్యాంప్ ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శనివారం డాక్టర్ రెడ్డీస్ వారి సౌజన్యంతో వికేర్ ఉచిత హెల్త్ క్యాంపును వార్డ్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ఏర్పాటు చేయించారు. ఈ హెల్త్ క్యాంప్ ను వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని వారి రక్త నమూనాలను ఇచ్చి రిపోర్టులు తీసుకొని తగిన వైద్యం చేయించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జగని బిక్షం రెడ్డి, అగు అశోక్, తిరుపతిరెడ్డి, కోలను చెలిమి జంగయ్య, అరూరి రమేష్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్‌ను సందర్శించిన ఎంపీ

- విద్యను అభ్యసించిన పాఠశాలలో చామల సందడి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండలోని తాను పాఠశాల విద్యను అభ్యసించిన సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్‌ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సందర్శించారు. జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన కిరణ్ కుమార్ రెడ్డి తాను చదువుకున్న పాఠశాలను సందర్శించేందుకు విచ్చేయగా పాఠశాల కరస్పాండెంట్ హృదయ్ కుమార్ రెడ్డి ఎంపి కిరణ్ కుమార్ రెడ్డికి పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. 2వ తరగతి నుండి 8వ తరగతి వరకు క్లాస్ టీచర్ గా పని చేసిన టీచర్ కేథరిన్, హిందీ టీచర్ గులాం జిలాని ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా సన్మానించారు. చిన్ననాటి పాఠశాలలో జరిగిన మధుర అనుభూతులను గుర్తు చేసుకున్నారు. తమ పాఠశాలలో విద్యాభ్యాసం చేసినటువంటి విద్యార్థి పార్లమెంటు సభ్యులుగా గెలుపొందడం గర్వంగా ఉందని పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పాఠశాల యాజమాన్యని అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అగు మోటమారి దేవమణి భర్త వెంకటేశం, R/o.ఇబ్రహీంపేట గారి సూచనల మేరకు ఇచ్చు ప్రకటన ఏమనగా నా క్లయింట్ అగు మోటమారి దేవమణి భర్త వెంకటేశం గారు ఈ క్రింది షెడ్యూల్ లో చూపబడిన స్థిరాస్తిని పున్నా నాగేశ్వరరావు తండ్రి నర్సయ్య గారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 782/2024 ద్వారా కొనుగోలు చేసినారు మరియు పున్నా నాగేశ్వరరావు గారు ఇట్టి స్థిరాస్తిని లింగాకార్ సుజాత గారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 2238/2021 ద్వారా కొనుగోలు చేసినారు మరియు లింగాకార్ సుజాత గారు ఇట్టి స్థిరాస్తిని 1) షేక్ దస్తగిరి, 2) కొప్పోలు శ్రీను గార్ల నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 1181/2018 ద్వారా కొనుగోలు చేసినారు మరియు 1) షేక్ దస్తగిరి, 2) కొప్పోలు శ్రీను గార్లు ఇట్టి స్థిరాస్తిని గొట్టి ముక్కల నరేశ్ చారి గారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 2092/2013 ద్వారా కొనుగోలు చేసినారు మరియు గొట్టి ముక్కల నరేశ్ చారి గారు ఇట్టి స్థిరాస్తిని జడేల మణెమ్మ గారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 482/2013 ద్వారా కొనుగోలు చేసినారు మరియు జడేల మణెమ్మ గారు ఇట్టి స్థిరాస్తిని తూర్పాటి వెంకటమ్మ గారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 884/2009 ద్వారా కొనుగోలు చేసినారు మరియు తూర్పాటి వెంకటమ్మ గారు ఇట్టి స్థిరాస్తిని 1) పుట్ట వెంకటేశ్వర్లు 2) షేక్ పీర్ సాహెబ్ గార్ల నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 2445/2005 ద్వారా కొనుగోలు చేసినారు మరియు పుట్ట వెంకటేశ్వర్లు గారు ఇట్టి స్థిరాస్తిని షేక్ బీజాన్ బీ మరియు సంద్ర లక్ష్మయ్య గార్ల నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్. 50/1999 & 195/1999 ద్వారా కొనుగోలు చేసినారు, ఇట్టి స్థిరాస్తి కి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్లు 884/2009, 2445/2005, 50/1999 & 195/1999 గలవి నిడమనూర్ సబ్-రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్టర్ అయివునాయి. అట్టి ఒరిజినల్ దస్తావేజులు హాలియా నుండి మిర్యాలగూడకు బస్సులో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యములో ఎక్కడో పడిపోయినదని తెలియపరిచినాడు, కావున పైన తెలిపిన దస్తావేజులు ఎవ్వరికైనను దొరికినచో ఈ క్రింది చిరునామాకు స్వయంగా కానీ లేదా ఫోన్ ద్వారా గాని తెలియపరచగలరు.

స్థిరాస్తికి సంబంధించిన వివరములు:-

నల్లగొండ జిల్లా రిజిస్టరు, నిడమనూర్ సబ్ రిజిస్టర్ వారి లాఖా, నల్లగొండ జిల్లా, అనుముల మండలం, ఇబ్రహీంపేట గ్రామ శివారులో గల స్థిరాస్తి ఖాళీ స్థలం సర్వే నెంబర్. 229 లో 163 చదరపు గజములు, మరియు పై కప్పుతో ఇంటి నెంబర్ 4-332 గల సెమీ ఫినిషెడ్ నివాస గృహమునకు సంబంధించిన హద్దులు ఈ క్రింది విధముగా కలదు.

తూర్పు : షేక్ కరీముల్లా గారి నివాస గృహము **పడమర:** 24 ఫీట్ల బాట
ఉత్తరం: జాజం నాగేశ్వరరావు గారి నివాస గృహము **దక్షిణం:** 24 ఫీట్ల బాట.

CH.RAGHU RAMA RAO
M.VAGYA NAIK
Advocates,Miryalaguda,
Nalgonda Dist.
Cell:9440480362,9573539809.
స్థలం: మిర్యాలగూడ
తేది:22-06-2024.

BEFORE THE 1st ADDL DIST AND SESSIONS JUDGE AT SURYAPET
O.P.No.25 OF 2023

Between:
చిట్లెంకి రాణి మరియు ఇతరులు ...పిటీషనర్
మరియు
పాదూరి ఉపేందర్‌రెడ్డి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

టూ,
R1: పాదూరి ఉపేందర్‌రెడ్డి తండ్రి: రాంరెడ్డి, వృత్తి: ఆర్టీసీ డ్రైవర్, R/o. ఇం.నెం.10-62, పాదూరివారిగూడెం, H/o.చందుపట్ల, మం॥ నకిరేకల్, నల్లగొండ జిల్లా.

పైన తెలిపిన పిటీషనర్ పై గౌరవనీయ కోర్టులో సెక్షను 166 యం.వి.యాక్టు 1988 రూల్స్ 455 ఆంధ్రప్రదేశ్ యం.వి.యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని 1వ వారికి కోర్టు ద్వారా, పోస్టు ద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగి వచ్చినది. పై కేసు మీ హాజరు నిమిత్తం ది.01.07.2024 న కలదు. కావున మీరు ఆ రోజున పై కోర్టు యందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10.30 గం॥లకు హాజరుకాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పబడును.

గోంద్రాల అశోక్ అడ్వకేట్
సూర్యాపేట, సెల్:9490569341.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Sri Karingula Praveen Kumar, S/o. Malsoor, R/o. Suryapet** proposing to mort gage his/her owned schedule pro perty in faovur of **Shriram Finance Ltd., Suryapet Branch** towards collateral security for obtaining loan. If anybody has got any obje ction or claim/charge over the schedule property may approach the below mentioned office within 5 Days with authenticated doc uments in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Plot No.347 to an extent of 167 Sq. Yards equivalent to 139.63 Sq.Meters in Sy.Nos. 237/Aa, 238/Vu/1, 239/Ee, 237/A/1, 240/A, 239/A and 239/Aa of Durajpally Revenue Villag of Chivemla Mandal, within the limits of Surya pet Municipality, Suryapet District and bounded by :-
North: Plot No.346
South: Plot No.348
East : 30 Feet Road
West : Plot No.350

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DHR (Rule 50 of the A.P. Chit Funds Rules,2008)
IN THE COURT OF THE ADDITION AL JUDICIAL FIRST CLASS MAGISTRATE AT: BHONGIR
E.P.No. 12 OF 2017
IN
AA/CF.No. 40 OF 2015

Between :-
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR, Represen ted by its Foreman cum Mana ging Director Smt. A. Sulochana
.....Petitioner/Decree Holder
AND
1). JDR NO.2, V.Machender, S/o. Buchaiah, Age: 49 years, Occ: Assi stant Engineer, AE/OP/,TSS CPDCL (TSTRANSCO) Chowtu ppal, Yadadri - Bhongir Dist: .Cell No.9440813597 & Cell No.94408 13602.
2). JDR NO.3, Puntikura Ramesh S/o.Narsaiaah age: 43 years Occ: Electrical Khalasi P.F.No.1160 6332, South Central Railway, Rail way Station Ramagundam Karim Nagar Dist. Cell No.9247875015.
3). JDR NO.4, Chada Balamani W/o Balrajul Aged about 63 years Occ: Atttender TSSCPDCL (TSTR ANSCO) ADE/OP/TSSCPDCL, Bhongir, Dist: Yadadri Bhongir. Yadadri - Bhongir Dist. Cell No. 9652713817.
4). JDR NO.5, Shevelli Sudharshan Rao S/o Ganesh Rao Aged about 63 years Occ: Tech-1 Desiel Loco Shed South Central Railway Khajipet Wara ngal, Dist. Cell: 9207202814.
..Respondants/Judgement Debtors

Whereas the Decree Holder i.e, M/S. Padmodaya Chit Fund Pvt., Ltd., filed the E.P against all the Judgement Debtors for nonpay ment of E.P amount U/S 32 of Chit Fund Act, 1982 You are here by required to appear before the Additional Judicial First Class Magistrate, at Bhongir in person or by Advocate duly on 10-07-2024 at 10:30 A.M, at Additional Judicial First Class Magistrate, Bhongir as to show cause why this application should not be compiled with that we may cause for to be done. And also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// By order of the Hon'ble Principal Junior Civil Judge at Bhongir //

మహారాజ శ్రీ సినియర్ సివిల్ జడ్జి కోర్టు మిర్యాలగూడ పట్టణము నల్లగొండ జిల్లా
EP.No. 11 OF 2023
IN
O.S.No. 221 OF 2018

మధ్య:
గోళ్ళ శోభ .....వాది
మరియు
కామిశెట్టి రవీందర్ @ రవి ....ప్రతివాది

టూ,
కామిశెట్టి, రవీందర్ తండ్రి: ఈశ్వరయ్య, వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసము: డోర్ నెం:22-198, ఫెర్టిలైజర్ బజార్, మిర్యాలగూడ, (లేదా) C/o. లక్ష్మి నర్సింహా స్వామి ట్రాన్స్ పోర్ట్, మజీద్ కాంప్లెక్స్, మిర్యాలగూడ (లేదా) C/o.వాసవి పార్బాయిల్డ్ మొదరన్ రైస్ మిల్, సాగర్ రోడ్, మిర్యాలగూడ (లేదా) వెంకటేశ్వర నగర్, మౌలాలి, హైదరాబాద్.

మీ పై సదరు వాది, వారికి రావలసిన బాకీ రూ.5,94,151/- (అయిదు లక్షల తొంబై నాలుగు వేల నూట యాభై ఒక్క రూపాయలు) రాబట్టుట కొరకై సదరు EP ను కోర్టు లో దాఖలు చేసినారు. సదరు కేసు లో మీకు సమన్లు రిజిస్టర్డ్ పోస్ట్, కోర్ట్ ద్వారా చాలా సార్లు పంపినను. తామీలు కాక వాపసు వచ్చినవి. సదరు కేసు వాయిదా తేది: 24.06.2024 న కలదు. ఆ తేదీన ఉదయం గం.10.30 నిమిషాల లగాయతు పై కోర్టు లో మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై జవాబు దాఖలు చేసుకోవలయును. లేనిచో సదరు కేసును మీ పరోక్షములో విచారించెదరు.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
గౌరు వెంకటేశ్వర్లు
ఐ.మంజునాథ్,వి.వినోద్,
న్యాయవాదులు,మెయిన్ బజార్,
మిర్యాలగూడ టౌన్:
సెల్:9440421303.
తేది:22.06.2024.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: SURYAPET
OS NO 329 OF 2023

Between:
రాంపంగు భవాని .....వాది
మరియు
1. కొండమీది గోవిందరావు
2. ఎవ్వరికైన అభ్యంతరం ఉంటె.
.....ప్రతివాదులు

To
ఎవ్వరికైన అభ్యంతరం ఉంటే (D2)
నోటీస్

పైన పేరుకొనిన వాది రాంపంగు జానమ్మ భర్త: Late ముత్తయ్యకు కుమార్తె, జానమ్మ మరణించినందున వాది వారసత్వపు సర్టిఫికేట్ కొరకు (Legal Heir) గౌరవ ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేట నందు ప్రతివాదులపై OS NO 329 OF 2023 ఫైల్ చేసినది. ఇట్టి కేసు వాయిదా తేది:06-08-2024 రోజున ప్రతివాదుల హాజరు నిమిత్తము ఉన్నది. ప్రతివాది నెం. 2కు ఏమైన అభ్యంతరములు ఉన్నచో మీరు స్వయంగా గాని, మీ అనుమతి పొందిన న్యాయవాది గారి ద్వారా గాని సదరు తేదీన ఉదయం 10:30 ని॥లకు కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములు తెల్పుకొన వచ్చును లేనిచో కోర్టువారు తదుపరి చర్య చట్టప్రకారం తీసుకుంటారు.

//కోర్టు వారి అనుమతితో//

దుపుకు మల్లయ్య,
MA,LLM
రేగట్టె శంకరయ్య,
దుపుకు వంశీ,
అడ్వకేట్స్ సూర్యాపేట
సెల్: 9948245650

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: SURYAPET
IA NO: 329 of 2014
IN
OS NO: 165 of 2011

Between:
కల్లూరి వర్షిత D/o సత్యనారాయణ (వర్షిత మైనర్ అయినందున తల్లి అయిన కల్లూరి మాధవి సంరక్షకురాలు) .....వాది
మరియు
1. కల్లూరి సత్యనారాయణ
2. కల్లూరి వెంకటలక్ష్మమ్మ
3. కల్లూరి శ్రీనివాస్
4. సుల్వ విజయలక్ష్మి
5. కల్లూరి శేఖర్ బాబు
6. కల్లూరి శోభన్ బాబు
7. కల్లూరి భాగ్యలక్ష్మి
8. కల్లూరి వెంకటరమణ

అందరి నివాసము తిర్మలగిరి (తొండ) గ్రా॥ మరియు మండల్, సూర్యాపేట జిల్లా.
.....ప్రతివాదులు

నోటీస్

పైన పేర్కొనిన వాది ప్రతివాదులపైన భాగ పంపకాలకొరకు గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేట నందు కేసు ఫైల్ చేసినది కేసు నెం: 165/2011. అట్టి కేసు వారి పక్షాన అయిన తర్వాత IA NO: 329 of 2014 ను వాది ఫైల్ చేసినారు. అట్టి I A లో ప్రతివాదులైన (1) కల్లూరి సత్యనారాయణ (R1) (2) కల్లూరి శ్రీనివాస్ (R3) (3) సుల్వ విజయ లక్ష్మి (R4) మరియు కల్లూరి వెంకటరమణ (R8) గార్లకు అనేక సార్లు నోటీస్‌లు పంపినను వాపస్ వస్తున్నవి. పైన పేర్కొనిన IA NO: 329 / 2014 వాయిదా తేది: 05-07-2024 రోజున మీ యొక్క హాజరు కొరకు ఉన్నది. ఇట్టి పేపరు ప్రకటన/నోటీస్‌ను నోటీస్ గా భావించి సదర్ తేదీన ఉదయం 10:30 ని॥లకు కోర్టు వారి ముందు మీరు స్వయంగా కానీ, మీ అనుమతి పొందిన న్యాయవాది గారి ద్వారా గాని హాజరై సమాధానము చెప్పగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించబడును

//కోర్టు వారి అనుమతితో//

దుపుకు మల్లయ్య,
MA,LLM
రేగట్టె శంకరయ్య,
దుపుకు వంశీ,
అడ్వకేట్స్ సూర్యాపేట
సెల్: 9948245650